క్లుప్తంగా

ఐదు నామినేషన్లు దాఖలు



సత్తెనపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 4వ రోజు సోమవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబుకు ప్రత్యామ్నాయ నామినేషన్ ఆయన అల్లుడు వై.రూపేష్ చంద్రచౌదరి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఆర్వో మురళీకృష్ణకు అందించారు. అలాగే మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వారితో పాటు మంత్రి తన యలు డాక్టర్ అంబటి తేజా మౌనిక, డాక్టర్ అంబటి వెంకట మనోజ్ఞ నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ రెండు సెట్లు దాఖలు చేశారు. ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ శాసన సభ్యుడు వైవీ ఆంజనేయులు, టీడీపీ నాయకుడు అంకాళ్ల ప్రభుదాసు ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా శూలం రాజ్యలక్ష్మి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

రాజుపాలెం: ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎస్కే సయ్యద్ అమీరుద్దీన్ హెచ్చరించారు. బ్రాహ్మనపల్లి గ్రామస్తులకు సోమవారం శాంతియుత ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున గ్రామాల్లో చిన్నపాటి అల్లర్లు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలుపాలని చెప్పారు. సర్పంచ్ ఓర్సు వెంకటపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీపీ ఆపరేటర్లు వితరణ



సత్తెనపల్లి: పట్టణంలోని ఏరియా వైద్యశాలకు ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రూ.15 వేలువైన 6 మాన్యువల్ బీపీ ఆపరేటర్లను వితరణ చేశారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.లక్ష్మణరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గైనకాలజిస్ట్ సుజాత, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ ఉన్నారు.

సంక్షేమ పాలనను స్వాగతించండి



సత్తెనపల్లి: అభివృద్ధి, సంక్షేమ పాలనను మరోసారి స్వాగతించాలని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని మంత్రి అంబటి రాంబాబు సతీమణి అంబటి విజయలక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని 6వ వార్డులో పాత గజ్జల హాస్పిటల్ నుంచి సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో క్రిస్టియన్ పేట సచివాలయం పరిధిలో 7,214 మంది లబ్ధిదారులకు సంక్షేమం కింద రూ. 26,29,49,391లు లబ్ధిని చేకూర్చినట్లు చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి, సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబటి రాంబాబును, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి, పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, డాక్టర్ సయ్యద్ సలీమ్, కొణతం స్వాతి, షేక్ జానీ, ప్రసాద్ బాబు, విజయ తదితరులు పాల్గొన్నారు.

పదిమళించిన సర్కారు కుసుమాలు

- పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు
- ఉత్తీర్ణతలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు
- సత్ఫలితాలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వ చర్యలు
- అధికారులు ప్రత్యేక శ్రద్ధతో మెరుగైన ఫలితాలు


కె.సాయిరామ్


జంగాల ప్రైసి నిషిత


కె.స్వాతి రుత్విక


సీహెచ్.కోమలి

సత్తెనపల్లి: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తగ్గకుండా జయకేతనం ఎగుర వేశారు. అకడమిక్ క్యాలెండర్ సక్రమంగా అమలు కావడం, సకాలంలో పాఠ్య పుస్తకాలు అందడంతో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడంతో గతేడాది కంటే ఉత్తీర్ణత శాతం మెరుగుపడింది. క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించడంతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఫలితాలు వచ్చాయి.

82 శాతం ఉత్తీర్ణత, 87 మంది 500పైన మార్కులు

సత్తెనపల్లి పట్టణం, మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 18 ఉన్నాయి. మొత్తం 1,227 మంది పరీక్షలు రాయగా 1,009 మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది 56.63 శాతం ఉత్తీర్ణ నమోదవగా..ఈ ఏడాది 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. 87 మంది విద్యార్థులు 500 పైన మార్కులు పొందారు. మండలంలోని బృగుబండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 26 మందికి , పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(సుగాలికాలనీ)లో 10 మంది, లక్కరాజుగార్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడుగురు, సత్తెనపల్లి బాలుర గురుకులంలో ఆరుగురికి, పణిదం, కట్టమూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఐదుగురు, కొమెరపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గురికి, సత్తెనపల్లి కేజీబీవిలో ముగ్గురికి, రామకృష్ణాపురం బాలికల గురుకులంలో ముగ్గురికి 500 పైన మార్కులు వచ్చాయి.

తమ 'మార్క్'లు చూపించారు..

పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల (సుగాలి కాలనీ)కి చెందిన కె.సాయిరామ్ 585 మార్కులతో సత్తెనపల్లి పట్టణం, మండలంలో టాపర్‌గా నిలిచాడు. లక్కరాజుగార్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జంగాల ప్రైసి నిషిత 582 మార్కులతో ద్వితీయ స్థానం, కొమెరపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.స్వాతిరిత్విక 581తో తృతీయ స్థానం, పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సీహెచ్ కోమలి 580 మార్కులతో చతుర్థ స్థానంలో నిలిచింది. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 1,960 మందికి గాను 1,946 మంది పరీక్షలకు హాజరు కాగా 1,673 మంది ఉత్తీర్ణులయ్యారు. 270 మంది ఉత్తీర్ణత సాధించలేదు. 85 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేట్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో యూనిక్ స్కూల్‌కు చెందిన నల్లబోతు లిఖిత 591 మార్కులు, నల్లగొర్ల పద్మావతి 588 మార్కులు, శ్రీచైతన్య హైస్కూల్‌కు చెందిన బిల్లా హసీనతస్వీర్ 587 మార్కులతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

ఫలితం ఇచ్చిన అధికారుల ప్రత్యేక శ్రద్ధ

ఈ ఏడాది ప్రభుత్వ బడుల్లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని మెరుగు పరిచారు. పరీక్షల ముందు విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టేందుకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. సిలబస్ పూర్తయిన వెంటనే క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, సమాధాన పత్రాల మూల్యాంకనం చేశారు. మార్కులు తక్కువగా వస్తున్న విద్యార్థులతో మాట్లాడి వారిని తీర్చిదిద్దారు.

ప్రభుత్వ పథకాలు అండగా

రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు అండగా నిలిచింది. వారు చదువులకు ఇబ్బందులు లేకుండా పిల్లలను బడికి పంపుతున్న తల్లుల ఖాతాల్లో అమ్మ ఒడి పథకం కింద రూ. 15 వేల నగదు జమ చేసింది. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను నాడు-నేడు పేరుతో మరమ్మతులు చేయించి, అదనపు సౌకర్యాలు కల్పించింది. జగనన్న గోరుముద్ద పథకం పేరుతో పౌష్టికాహారాన్ని మధ్యాహ్న భోజనంలో అందించింది. భవిష్యత్తులో ఉన్నత చదువులకు అడ్డంకి లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన సాగుతోంది.

అచ్చంపేటలో 87శాతం ఉత్తీర్ణత


చిల్కా రత్నవరున్ 562(వేల్పూరు)


డి.రిషిత-595

అచ్చంపేట : పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలం నుంచి 502 మంది విద్యార్థులు హాజరు కాగా 87శాతం ఉత్తీర్ణతతో 439మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వేల్పూరు జెడ్పీ, కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. వేల్పూరు పాఠశాల విద్యార్థులు చిల్కా రత్నవరున్ 562, ఎస్.ప్రవల్లిక 534, సీహెచ్ రమేష్, టి.గోపి 520 మార్కులు సాధించారు. కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఎస్.పల్లివి 560, సీహెచ్ లిఖిత 549, సి.అవిల్ 548 మార్కులు సాధించారు. స్థానిక బ్లూబెల్స్ పబ్లిక్ స్కూలు నూరుశాతం ఫలితాలు సాధించింది. డి.రిషిత 595, ఆర్.జయశ్రీ 584 మార్కులు సాధించారు. విద్వాన్ పబ్లిక్ స్కూల్ నూరుశాతం ఉత్తీర్ణత సాధించింది. జి.నూతన్ అభిరాం 589మార్కులు సాధించారు.

పెదకూరపాడులో..

పెదకూరపాడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. గారపాడు జెడ్పీ పాఠశాల నుంచి 31 మందికి గాను 28 మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు ప్రవణీత 533, పుష్ప 528, చిరు వెంకట గణేష్ 525 మార్కులు సాధించారు. 75త్యాళ్లూరు జెడ్పీ పాఠశాల నుంచి 108 మందికి గానూ 97 మంది ఉత్తీర్ణత సాధించారు. వెంకట శివాంజ్ 563, టి.తనూజ 63, జోత్స్న 567 మార్కులు సాధించారు.

క్రోసూరులో 94.36 శాతం ఉత్తీర్ణత


జి.విష్ణువర్ధన్‌బాబు 575 (బయ్యవరం)


టి.వసంతలక్ష్మి 571 (బయ్యవరం)


కెవిఎస్ మణికంఠ 570 (బయ్యవరం)

క్రోసూరు: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 94.36 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో గణేష్ తెలిపారు. మొత్తం 10 ప్రభుత్వ పాఠశాలల నుంచి 621 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 586 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బయ్యవరం జెడ్పీ పాఠశాల నూరుశాతం ఉత్తీర్ణత సాధించింది. విద్యార్థులు జి.విష్ణువర్ధన్ 575, వసంత లక్ష్మి-571, కేవీ నాగ మణికంఠ 570 మార్కులు సాధించారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు షేక్. జి.మౌలా జాస్మిన్, ఎం.చంద్రిక 570 మార్కులు సాధించారు.

ఇక ప్రైవేట్ పాఠశాలల్లో

75 త్యాళ్ళూరు వివేకనంద విద్యానికేతన్‌లో శ్రావణి 572, వర్షిణీ 570, షైనీ 568 మార్కులు సాధించారు. పెదకూరపాడు శ్రీ కాకతీయ విద్యాసంస్థ విద్యార్థులు షేక్ ఫార్హాన్ 591, షేక్ ఆయేషా 589, భవ్య 583 మార్కులు సాధించారు. పెదకూరపాడు సెయింట్ అన్స్ విద్యార్థులు బాల దివ్య 573, జాస్మిన్ 554, తిరుమల గోపి చంద్ 552 మార్కులు సాధించారు. జీఆర్‌కేసీఆర్‌కే శ్రీ చైతన్య విద్యార్థులు సమీరా 587, భూమిక 573 మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా 513 మందికి గాను 460 మంది ఉత్తీర్ణత సాధించారు.

ఉత్తమ ఫలితాల సాధన

క్రోసూరు: క్రోసూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు 97.67 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆపాఠశాల ప్రిన్స్‌పల్ ఎం.మేరీ సుజన్ సోమవారం తెలిపారు. షేక్ జి.మౌలా జాస్మిన్, ఎం.చంద్రిక 570, ఎస్.పూజితారెడ్డి -564, షేక్ రమ్‌జాన్ -557 మార్కులు సాధించినట్లు తెలిపారు.

- క్రోసూరులోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 96 ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్స్‌పల్ ఇందిర ప్రియదర్శిని సోమవారం తెలిపారు. కె.సాయిలక్ష్మి 530, డి.ప్రణీత -501, జె.త్రివేణి 497 మార్కులు సాధించినట్లు చెప్పారు.

నకరికల్లులో 85శాతం ఉత్తీర్ణత

అత్యధిక మార్కులతో హవా


ఎం.దీపిక 581 (కండ్లగుంట)


కె.కావ్యబాయి 567 (దేచవరం)


ఎం.శ్రీవిద్య 564 (చేజర్ల)

నకరికల్లు: పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. మండలంలో మొత్తం 593 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 508 మంది ఉత్తీర్ణులయ్యారు. 85.66 ఉత్తీర్ణత శాతం సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల స్థాయిలో కండ్లకుంట ఉన్నతపాఠశాల విద్యార్థిని ఎం.దీపిక 581, దేచవరం ఆదర్శపాఠశాల విద్యార్థిని కె.కావ్య బాయి 567, చేజర్ల ఉన్నతపాఠశాల విద్యార్థిని ఎం.శ్రీవిద్య 564 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. కుంకలగుంట ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.గోపిచరణ్‌రెడ్డి, గుండ్లపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థి షేక్.చింతపల్లి మీరజ్ 552 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచారు. దేచవరం మోడల్‌స్కూల్ విద్యార్థిని కె.గాయత్రి 549, నకరికల్లు ఉన్నతపాఠశాల విద్యార్థిని ఎం.ప్రియరాగవర్షిణి, కె.నందిని 546, కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని జి.జ్యోతి 530 మార్కులు సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎంఈఓలు ఎస్.బాబురెడ్డి, ప్రసాద్‌లు శుభాకాంక్షలు తెలిపారు.ఇక ప్రైవేట్ పాఠశాలల్లో చల్లగుండ్లలోని విశ్వశాంతి స్కూల్ విద్యార్థిని ఎం.హిమబిందు 582, మార్లె సిరి 581, ఎస్.నందిని 579, వి.నందిని 574, ఎం.హరిత 564 మార్కులు సాధించారు.

ముప్పాళ్లలో 79శాతం ఉత్తీర్ణత


పల్లె సాయితేజశ్రీ 577(ముప్పాళ్ల)


అన్నపురెడ్డి రుక్మిణి 562(ముప్పాళ్ల)

ముప్పాళ్ళ: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 79 ఉత్తీర్ణత శాతం నమోదైంది. 319 మంది విద్యార్థులకు గాను 252 మంది ఉత్తీర్ణత సాధించారని ఇన్‌చార్జి ఎంఈఓ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ముప్పాళ్ళ జెడ్పీ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు సాయితేజశ్రీ 577, అన్నపురెడ్డి రుక్మిణి 562, మాదల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.దేవిశ్రీలక్ష్మి అమృత 559 మార్కులు సాధించారు. మాదలలోని ఎంజేపీ ఏపీ బీసీడబ్ల్యూఆర్ పాఠశాలలో 500కి పైగా మార్కులు 11మంది సాధించారు.

మార్కుల్లో అదరగొట్టారు..


నర్రా కుమార్-584 (గణపవరం)


తవిటి సాయి-583 (అనుపాలెం)

రాజుపాలెం: మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 65.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ మల్లికార్జున శర్మ సోమవారం తెలిపారు. గణపవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి నర్రా కుమార్ 584, అనుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి తవిటి సాయి 583, పెదనెమలిపురి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి లీలా దుర్గ 559 సాధించినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 10వ తరగతి విద్యార్థులు 396 మందికి గాను 258 మంది ఉత్తీర్ణత సాధించారు.

అమరావతిలో 89.85 శాతం ఉత్తీర్ణత


షేక్ అహ్మద్-565 (మనుగోడు)


గోపాలా శ్రావణి-591

అమరావతి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 89.85శాతం ఉత్తీర్ణత సాధించారు. 318 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 269మంది ఉత్తీర్ణులై.. 85 ఉత్తీర్ణథ శాతం సాధించారు. మునగోడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ అహ్మద్-565, అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థి నండూరు విజయలక్ష్మి -551 మార్కులు సాధించారు. శ్రీరామకృష్ణా హిందూ హైస్కూల్ విద్యార్థిన గోపాలా శ్రావణి 591 మార్కులు సాధించింది. శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థి రుత్విక్ వసంత్ 590మార్కులు సాధించాడు.

సకల జన సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

- ఈ నెల 25న నామినేషన్‌ను జయప్రదం చేయండి
- రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు


కమ్యూనిటీ హాల్‌లో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి రాంబాబు

రాజుపాలెం: సమాజంలోని సకల జన సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం రాజుపాలెంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని కీలక నేతలకు నివాసాలకు వెళ్లి యోగక్షేమాలపై ఆరా తీశారు. రాజుపాలెంపై ప్రత్యేక దృష్టిపెట్టి అభివృద్ధి చేస్తానని తెలిపారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పర్యటన, నియోజకవర్గంలో ద్విచక్ర వాహన యాత్రలు, నాయకుల ఐక్యత రాగంతో కలసి ముందుకు రావడంతో వైఎస్సార్ సీపీ తిరుగులేని శక్తిగా ఎదిగిందని నాయకులకు అంబటి వివరించారు. ఈ నెల 25న నామినేషన్ వేస్తున్నాని తెలిపారు. నేతి వెంకన్న ఆశీర్వాదంతో ప్రచారవాహనంపై బయలుదేరి కొండమోడు, రాజుపాలెం మీదుగా సత్తెనపల్లె ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాయకులు జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని కోరారు. నామినేషన్ తోనే విజయానికి తొలి అడుగు పడాలని విజ్ఞప్తి చేశారు. అంబటికి మహిళలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచ్ అశోక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సునీత శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సాంబశివరావు, జీడీసీఎంసీ డైరెక్టర్ ఆదినారాయణ, చెవుల స్వామి, కేదారి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తోట మోహన్‌రావు, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, మాణిక్యరావు తదితరులున్నారు.

ఉరుసు మహోత్సవంలో..

ముప్పాళ్ళ: మండల కేంద్రమైన ముప్పాళ్ళలోని హజరత్ మౌలానా మౌల్వి మొహమ్మద్ అబ్దుల్లా బాషా ఔలియా 33వ ఉరుసు మహోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. గంధం ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన నిర్వహించారు. సోమవారం దీపారాధన కార్యక్రమం జరిగింది.

ఇవీ కన్నా చెప్పిన ఆస్తుల వివరాలు

సత్తెనపల్లి: సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కూటమిలోని మిగిలిన పార్టీలైన జనసేన, బీజేపీ నుంచి స్పందన కరువైంది. ఎన్నికల అఫిడవిట్‌లో కన్నా లక్ష్మీనారాయణ వెల్లడించారు. కన్నా ప్రకటించిన ఆస్తుల వివరాల్లో ఐదేళ్ల క్రితం నరసరావుపేట ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎంత ఆస్తి ఉందో ఇంచుమించు ఇప్పుడు కూడా అంతే ఆస్తి ఉన్నట్లు చూపించారు.

కన్నా లక్ష్మీ నారాయణ ఆస్తులు..

గత ఎన్నికల నాటికి కన్నా లక్ష్మీనారాయణ పేరిట స్థిర, చరాస్తులన్నీ కలిసి రూ.24,56,40,000లు. ఐదేళ్ల తర్వాత ప్రస్తుతం స్థిర, చరాస్తులన్నీ రూ.24,97,20,250 ఉన్నట్లు అఫిడవిట్‌లో చూపించారు. కన్నా పేరిట బొలెరో కారు, 360 గ్రాముల బంగారం ఉన్నాయని పేర్కొన్నారు. బ్యాంకు రుణాలు రూ.3,45,81,327 ఉన్నాయని ప్రకటించారు. ప్రభుత్వానికి రూ.14,87,077 బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక కన్నా లక్ష్మీ నారాయణ భార్య విజయలక్ష్మి పేరిట గత ఎన్నికల నాటికి రూ.11.70 కోట్ల స్థిర, చరాస్తులు ఉండగా, ప్రస్తుతం రూ.11,40, 84,000కు తగ్గినట్లు అఫిడవిట్‌లో చూపించారు. వీటిల్లోనే ఆమె వద్ద 800 గ్రాముల బంగారం ఉన్నట్లు ప్రకటించారు. రూ.51 లక్షల బ్యాంకు రుణాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి రూ.39,797 బకాయిలు ఉన్నట్లు చూపించారు.


గృహ హింసతో పాటు మరో కేసు...

కన్నాపై గుంటూరు పట్టాభిపురం పోలీసు స్టేషన్ లో 276/2014 క్రైమ్ నంబరుతో కేసు ఉంది. విజయవాడ మహిళా కోర్టులో డీవీసీ 113/2018 నంబరుతో గృహ హింస కేసులో కన్నా నిందితుడిగా ఉన్నారు.

కనిపించని కూటమి పార్టీలు..

కన్నా లక్ష్మీ నారాయణ నామినేషన్ కార్యక్రమంలో కూటమి పార్టీలు బీజేపీ, జనసేన నాయకులు ఎక్కడా కనిపించలేదు. ర్యాలీలోనూ వారి నుంచి స్పందన లేదు. నామినేషన్ రిటర్నింగ్ అధికారికి దాఖలు చేసే సమయంలోనూ పక్కన ఒక్కరు కూడా బీజేపీ, జనసేన నాయకులు లేరు. ఆయన ర్యాలీలో.. మద్యం ఏరులై పారినప్పటికీ ఆశించిన స్థాయిలో జనం రాకపోవడంతో క్యాడర్ డీలాపడింది.

కూటమి వద్దు.. సంక్షేమం ముద్దు


పెదనెమలిపురిలో మనోజ్ఞ ఎన్నికల ప్రచారం

రాజుపాలెం: పెత్తందారుల పక్షాన నిలబడే కూటమికి ఓటు వేస్తే సంక్షేమాన్ని వదులుకున్నట్లేనని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు తనయ డాక్టర్ మనోజ్ఞ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెదనెమలిపురిలో ఆమె స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ కరపత్రాలను అందించారు. ఈ నెల 25న సత్తెనపల్లి అభ్యర్థిగా అంబటి రాంబాబు దాఖలు చేయనున్న నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్ కొర్రకూటి వెంకాయమ్మ, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, ఎంపీటీసీ నాగేశ్వరరావు, తాటికొండ అంకమ్మరాజు, నాయకులు వేలాద్రి, సీతారామయ్య, గంగయ్య పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

సత్తెనపల్లి: వైఎస్సార్ సీపీ 10వ వార్డు కౌన్సిలర్ పెద్దింటి వెంకటేశ్వర్లు (చిట్టి) పట్టణంలోని 10వ వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


భారీ ర్యాలీగా నామినేషన్‌కు తరలివస్తున్న నంబూరు శంకరరావు


శంకరరావుకు గుమ్మడి కాయలతో హారతి ఇస్తున్న మహిళలు


నామినేషన్‌కు తరలివచ్చిన శంకరరావు కటుంబ సభ్యులు


అమరావతిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి..

నంబూరు వారి నామినేషన్

పెదకూరపాడు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నంబూరు శంకరరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఆయన సతీమణి వసతంకుమారి, కుటుంబ సభ్యులు గుమ్మడికాయల హారతిపట్టి, విజయ తిలకం దిద్దగా..అశేష ప్రజావాహిణి ఆయన వెంట తరలి వచ్చింది. అమరావతి మండలం 14వ మైలు వద్దకు చేరుకున్న నంబూరు శంకరరావు అక్కడ నుంచి భారీ ర్యాలీగా పెదకూరపాడులోని ఆర్వో కార్యాలయానికి చేరుకుని, రిటర్నింగ్ అధికారి కందుల శ్రీరాములకు నామినేషన్ పత్రాలు అందించారు.

– పెదకూరపాడు


అకట్టుకున్న కళాజాత


త్యాళ్ళూరులో గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు